నమస్తే తెలంగాణ

జేఎన్టీయూహెచ్‌లో 'నీలిట్' కేంద్రం

హైదరాబాద్, నవంబర్ 16 (నమస్తే తెలంగాణ) : సాంకేతిక విద్య, నైపుణ్యాభివృద్ధి, పరిశోధన, ఆవిష్కరణ రంగాల్లో పరస్పర సహకారాన్ని బలోపేతం చేసేందుకు జేఎన్టీయూహెచ్ కీలక అడుగేసింది. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (నీలిట్) నైపుణ్యాభివృద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నది. నీలిట్‌తో వర్సిటీ ఒప్పందం కుదుర్చుకున్నది. డిల్లీలో జరిగిన కార్యక్రమంలో వర్సిటీ వీసీ ప్రొఫెసర్ టీకేకేరెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జయలక్ష్మి, నీలిట్ రిజిస్ట్రార్ డాక్టర్ ఎస్‌కే దురంధర్, ఎలక్ట్రానిక్స్ అండ్ సమాచార సాంకేతిక మంత్రిత్వ శాఖ ఆర్థిక సలహాదారు ప్రభ తదితరులు పాల్గొన్నారు. నీలిట్ సెంటర్ ఏర్పాటుతో ఏఐ, సెమికండక్టర్, వీఎల్ఎస్ఐ డిజైన్, క్వాంటం కంప్యూటింగ్, సైబర్ భద్రత, ఐవోటీ వంటి రంగాల్లో నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తారు.